# తప్పిపోయిన (నశించిన) లోకము
## పాఠము - **15**

'విశ్వాసి (క్రైస్తవుని) గా తప్పిపోయిన (నశించిన) లోకము తో నాకున్న సంభందమేమిటి'?

ప్రస్తుతమున్న లోక మర్యాద దేవుని నిత్య సంకల్పమునకు వ్యతిరేకముగా ఉన్నదని దేవుని వాక్యము బైబిలు స్పష్టముగా చెప్పుచున్నది. ఈ లోకమునకు ఈ లోక మర్యాదకు వేరుగా ఉండవలెనని వాక్యము సెలవిచ్చుచున్నది గాని, దానిలో నున్న తప్పిపోయిన మనుష్యులకు క్రీస్తు సువార్తను అందించవలెనని కోరుచున్నది.

ఈ లోకములోనున్న దుష్టత్వము అంటకుండా, ఏ విధముగా విశ్వాసులు సమతుల్యమైన, క్రమ బద్దమైన విశ్వాస జీవితము జీవించవలెనో ఈ పాఠము తెలియజేయుచున్నది.

**I** నీవు క్రీస్తు కొరకు జీవించుటకు ఆరంభిచినచో నీకు లోకమునుండి ఎదురింపులు ఉండునని తెలిసికొనవలెను.

a) క్రీస్తును ఎదురించువారు గనుక నిన్నును లోకస్థులు ఎదురించుదురు. యోహాను 15:18-21

b) ప్రభువు కొరకు జీవించినచో వారు నిన్ను ఎదురింతురు. లోకములో కలసి పోయినచో వారు నీతో స్నేహించుదురు. 2తిమోతి 3:12

**II** ఏఏ మార్గముల ద్వారా ఎదురింపు వచ్చును?

a) మొదటిది మరి ముఖ్యమైనదిగా ఈ ఎదురింపు నీకు సన్నిహితులైనవారు, నిన్నెరిగిన వారైన నీ బంధువులు స్నేహితులు, కుటుంబ సభ్యులు, సహపాటి పనివారి యొద్ద నుండి వచ్చును. మత్తయి 10:35-36, యోహాను 1:11, మార్కు 6:4.

b) మరియు నశించిన జనులనుండి ఈ ఎదురింపు వచ్చును. ఈ రెండు ఆత్మీయ కుటుంబములు కలసి నడువలేదు, ముందుకును కలిసి నడువవు. గలతి 4:29.

c) తరువాత సమాజమునుండి, ఎందుకనగా ప్రస్తుత లోక మర్యాద దాని స్వభావము మరియు నడత దేవునికి విరోధముగా నున్నది. ఈ ఎదురింపు చాల యుక్తిగా ప్రసార మాధ్యమాలైన టెలివిజన్, రేడియో, ఇంటర్నెట్ మరియు సాహిత్యము ద్వారా వచ్చును. దానిని మనము దేవుని వాక్యముతో సరి చూచుకొన వలెను. Iయోహాను 2:15-17, యాకోబు 4:4.

d) అయితే, దీనంతటి వెనుక సాతాను యొక్క ప్రోత్సాహము ఉన్నది. IIకొరింథి 4:3-4.
   i. అతడు అనగా సాతాను, నీకు శత్రువు. Iపేతురు 5:8.
   ii. నశించిన వారిలో ఉండి కార్యము చేయుచున్నాడు. ఎఫెసి 2:2.

**III** ఏ విధముగా ఈ ఎదురింపును జయించగలను.

a) మృదువైన సమాధానము ఇవ్వవలెను. తర్కములను మాని వేయవలెను. సామెతలు 15:1, రోమ 12:18.
b) దేవుని సంతోషపరచురీతిని జీవించవలెను. సామెతలు 16:7.
c) దేవుని యందు విశ్వాసముంచవలెను. Iయోహాను 5:4-5.
d) నీ శత్రువులను ప్రేమించి వారికి సహాయము చేయుము. యేసుక్రీస్తు తన శత్రువులను ప్రేమించి వారికొరకు చనిపోయెను. అయినకు ఆ అవసరము లేదు కాని తన విశిష్ఠమైన ప్రేమను వారు గ్రహించులాగున ఆలాగు చేసెను. ఈ ప్రేమను లోకము గ్రహించలేదు కాని, సత్యము కొరకు వెదకు వారు ఈ ప్రేమను గ్రహించగలరు. రోమ 12:14, 20, 21.
e) నీ శత్రువుల కొరకు మంచి ఉద్దేశ్యములలో ప్రార్థించు. మత్తయి 5:44.
f) మంచి సహవాసము కలిగియుండుము. దేవుని ప్రేమించి అయినను సేవించు వారితో కలసి మెలసి ఉండుము. సామెతలు 13:20, Iకొరింథి 15:33.
g) దేవుని వాక్యమును ఎల్లప్పుడు ధ్యానించు చుండుము. రోమ 12:1-2, కీర్తనలు 119:9,11.

**IV** ఏ విధముగా నశించిన లోకము క్రైస్తవునిగా నన్ను చూడవలెను?

a) నీవు దేవుని ప్రేమించుచున్నావని వారు తెలిసికొనవలెను. అది నీ మాటలలో మాత్రము కాక నీ జీవితములో కనపడవలెను. Iకొరింథి 8:3.
b) నీ జీవిత విధానము లోకమునకు వేరుగా ఉండవలెను. మరియు వాక్యానుసారమైన నీ జీవితము అందరికి స్పష్ఠముగా కనుపడవలెను. IIకొరింథి 6:14-18, Iపేతురు 2:9.
c) అయితే నీ ప్రవర్తన నీ మాటకు పెడ అర్థము తీయునంతగా విపరీతముగా నుండ కూడదు. లోకస్థులు, జీవిత విధానములో నీవు నీతి కలిగి నమ్మకస్థుడిగా నున్నట్లు చూడవలెను. ఫిలెమోను 4:53, Iకొరింథి 9:22.
d) నీవు నమ్మతగిన వాడవుగాను, కపటము లేనివాడవు గాను లోకస్థులు అన్ని విషయములలో నిన్ను చూడవలయును. IIకొరింథి 8:21, రోమ 12:17.

e) దేవుని కృపను సజీవముగా నీ జీవితమందు వారు చూడవలెను. ఫిలెమోను 2:14-15.

f) అన్నిటా నీకు 'మంచి సాక్ష్యము' కలిగి యుండవలెను. Iతిమోతి 3:7, కొలస్సి 4:5-6.

**V** నేను లోకమును ఏ విధముగా చూడవలెను?

a) నీవు పరదేశివి మరియు యాత్రికుడవైయున్నావు. హెబ్రి 11:13, Iపేతురు 2:11.

b) నీ నివాసము పరలోకమందున్నది. ఎఫెసి 2:6, ఫిలెమోను 3:20.

c) ఈ లోకము నీకు 'సువార్త పని కొరకైన ప్రదేశము'. అందులో నీవు నశించినవారిని క్రీస్తు దగ్గరకు ఆకర్షించుటకు ప్రయత్నించవలెను. అ.కా. 1:8, మత్తయి 28:18-20.

**VI** ప్రాథమిక ప్రశ్నలు

a) నా ప్రభుత్వము పట్ల నాకున్న బాధ్యతలు ఏమి?

1) దేవుడు ఏర్పరచిన మూడు వ్యవస్థలలో 'ప్రభుత్వము' ఒకటి. మిగిలిన రెండు 'కుటుంబము' మరియు 'సంఘము'. అన్ని ప్రభుత్వములు సాతాను చేత నియంత్రించ బడుచున్నవి (లూకా 4:5-6) కావున సామాన్యముగా దేవునికి విరోధముగానున్నవి. అయినప్పటికి నీవు దేవుని నియమమునకు లోబడవలెను. రోమ 13:1-2.

2) నీవు సరియైనది చేసినచో, నీవు భయపడవలసిన అవసరము లేదు. దేవుడు నీ మంచిపనిని గౌరవించును. రోమ 13:3-5.

3) చట్ట రీత్యా ప్రభుత్వమునకు ఏ విధముగా లోబడవలెనో ఆవిధముగా లోబడవలెను. రోమ 13:6-7, మత్తయి 17:24-27, 22:15-22.

4) అధికారమునకు లోబడుము. Iపేతురు 2:13-15.

5) అధికారములోనున్న వారిని గౌరవించుము. వారు దుష్టులైనప్పటికి వారి దుష్టత్వములో పాలు పొందక వారిని గౌరవించుము. ఏ విధమైన అనానుకూల పరిస్థితులనైనను దేవునికి అప్పగించుము. Iపేతురు 2:17-23. (పేతురు ఈ మాటలు వ్రాసినప్పుడు, రోమా దేశమును ఏలిన రాజులలో బహుదుష్టుడైన 'నీరో' రాజుగా వున్నాడు).

6) చట్టములు చేయుట వలన కాని, రాజకీయమైన చర్యల ద్వారా కాని మనుష్యులను మార్చుట సాధ్యము కాదు. ఎందుకనగా మనుష్య

స్వభావము పడిపోయినది మరియు స్వాభావికముగా పాప యుక్తమైనది. కనుక వ్యక్తిగతమైన మారుమనస్సుద్వారా, ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన రక్షణ జ్ఞానము ద్వారా మాత్రమే అది సాధ్యము. తీతు 2:14.

ముఖ్యాంశములు

నీ పేరు:.................................................................................................................

1) విశ్వాసివిగా, క్రైస్తవుడవుగా నీకు లోకములో ఎదురింపులుండును. ఇది ఎందువలన.

అ.

ఆ.

ఇ.

2) నీకు కలుగు వివిధములైన ఎదురింపులను వ్రాయుము.

అ.

ఆ.

ఇ.

ఈ.

3) ఎదురింపులను, జయించుటకు క్రైస్తవ విశ్వాసికి అనేక మార్గములున్నవి. క్లుప్తముగా ఈ క్రింది వాక్యము ఏ విధముగా సహాయపడగలవో వివరించుము.

(అ) సామెతలు 15:1 (ఆ) సామెతలు 16:7 (ఇ) Iయోహాను 5:4-5

(ఈ) రోమా 12:20-21 (ఉ) మత్తయి 5:44 (ఊ) సామెతలు 13:2

(ఎ) రోమా 12:2

4) రక్షణ లేని ప్రజలు నిన్ను చూచునపుడు వారేమి గమనించవలెను.

అ.

ఆ.

ఇ.

ఈ.

ఉ.

ఊ.

5) నీవు నశించుచున్న లోకమును చూచునప్పుడు నీవు నీ స్థితి ఏమనుకొనుచున్నావు.

అ.

ఆ.

ఇ.

6) దేవుడు మానవుల కొరకు మూడు వ్యవస్థలను ఏర్పాటు చేసినాడు - వాటిని వ్రాయుము.

అ.

ఆ.

ఇ.

7) క్రైస్తవ విశ్వాసులముగా మనకు మన ప్రభుత్వము పట్ల కొన్ని బాధ్యతలు ఉన్నవి. వాటిలో నాలుగింటిని వ్రాయుము.

అ.

ఆ.

ఇ.

ఈ.

8) కొన్ని క్రైస్తవ సమాజములు, కొన్ని చట్టములు చేయుట ద్వారా నీతిని ప్రజలమీద రుద్దవలెనని తలంచుచున్నారు. కాని ఇటువంటి ప్రయత్నము వలన నీతిని కలుగదు. ఎందువలన.

9) ఈ పాఠము యొక్క ముఖ్య ఉద్దేశ్యమును క్లుప్తముగా వివరించుము.

**ముఖ్యమైన కంఠత వాక్యములు**

## IIతిమోతి 3:12, Iయోహాను 2:15-16, Iకొరింధి 8:3.

అవును / కాదు

1) తప్పిపోయిన లోకమునుండి క్రైస్తవ విశ్వాసులు సంపూర్ణముగా వేరుగా నుండవలెను.

2) మనుష్యులు నాతో విరోధముగా నుండకుండ ఉండుటకు నేను ఏమైన చేయవచ్చును.

3) దురుసుగా ప్రవర్తించుట ద్వారా విశ్వాసమునకు వచ్చు ఎదురింపును జయింపవచ్చును.

ఈ పాఠము పైగాని మరే పాఠములోగాని ఏదేని ప్రశ్నలున్నచో తెలుపవలసినది.